


**అధ్యక్షులు**
**థామస్ ఎస్. మాన్సన్**

# ప్రవక్తలను వెంబడించండి

రెండవ ప్రపంచ యుద్ధము చివరిలో నేను సంయుక్త రాష్ట్రాల నౌకాదళములో పనిచేసాను. నౌకాదళములో ఉండగల అతి తక్కువ స్థానమైన నావికునిగా ఉన్నాను. తరువాత మొదటి తరగతి నావికునిగా అర్హత పొందాను. తరువాత మూడవ తరగతి క్షేత్రపాలకునిగా అర్హత పొందాను.

రెండవ ప్రపంచ యుద్ధము ముగిసింది, నేను నా బాధ్యతనుండి విడుదల పొందాను. కాని తరువాత నేను తిరిగి మిలటరీకి వెళ్తే, ఒక అధికారిగా వెళ్ళాలని నిర్ణయించుకున్నాను. "నేను తప్పించుకోగలిగితే సైనికులు భోజనశాలలు ఇక వద్దు, వాడ పైకప్పులు శుభ్రం చేయడం ఇక వద్దు" అని నేను అనుకున్నాను.

నేను నా బాధ్యతనుండి విడుదల పొందిన తరువాత, సంయుక్త రాష్ట్రాల నౌకాదళ రిజర్వులో చేరాను. మిలటరీ శిక్షణ కొరకు నేను ప్రతి సోమవారపు రాత్రి వెళ్ళాను. విద్యాపరంగా అర్హత పొందడానికి కష్టపడి చదివాను. ఊహించదగిన ప్రతి పరీక్షను: శారీరక, మానసిక, భావోద్రేకమైనవాటిని వ్రాసాను. చివరకు ఆ సుందరమైన వార్త నాకు అందెను: "సంయుక్త రాష్ట్రాల నౌకాదళ రిజర్వులో ధ్వజకర్తగా నీవు అంగీకరించబడ్డావు."

సంతోషంగా దానిని నా భార్య ఫ్రాన్సిస్‌కు చూపించి, "నేను సాధించాను! నేను సాధించాను!" అని చెప్పాను. అమె నన్ను కౌగిలించుకొని, "దీన్ని సాధించడానికి మీరు తగినంత కష్టపడ్డారు" అని చెప్పింది.

కాని తరువాత ఒక సంఘటన జరిగింది. నా వార్డు బిషప్రిక్కులో నేను సలహాదారునిగా పిలువబడ్డాను. నా నౌకాదళ శిక్షణ ఉన్న సాయంకాలమే బిషప్పు సలహామండలి కూడిక ఉంది. భయంకరమైన వివాదము కలుగుతుందని నాకు తెలుసు. నౌకాదళ రిజర్వుకు వెళ్లడానికి మరియు బిషప్రిక్కు బాధ్యతలు నెరవేర్చడానికి నాకు సమయము లేదని తెలుసు. నేనేమి చెయ్యాలి? ఒక నిర్ణయం తీసుకోవాలి.

దీనికొరకు నేను ప్రార్ధన చేసాను. తరువాత నేను బాలునిగా ఉన్నప్పుడు స్టేకు అధ్యక్షునిగా ఉన్న ఎల్డర్ హెరాల్డ్ బి. లీ (1899–1973) తరువాత పన్నెండుమంది అపొస్తలుల సమూహామునకు చెందియున్న ఆయనను కలవడానికి వెళ్ళాను. ఆయన బల్లకు ఎదురుగా కూర్చొన్నాను. ఆ మిలటరీ హోదాను నేనెంత విలువైనదిగా తలచానే ఆయనకు చెప్పాను. వాస్తవానికి, నేను పొందిన అపాయింటుమెంటు లెటరును ఆయనకు చూపించాను.

ఆ విషయం గురించి ఒక క్షణం ఆలోచించిన తరువాత ఆయన నాతో ఇలా చెప్పారు, "సహోదరుడైన మాన్సన్ నువ్వు చేయవలసింది ఇదే. నౌకాదళ వ్యవహారాల సంస్థకు నువ్వు లేఖ వ్రాసి అందులో బిషప్రిక్కు సభ్యునిగా నీకున్న పిలుపు వలన సంయుక్త రాష్ట్రాల నౌకాదళ రిజర్వులో ఆ మిలటరీ హోదాను అంగీకరించలేనని చెప్పాలి."

నేను చాలా విచారించాను. ఆయన ఇంకా ఇలా చెప్పారు, "సాన్ ఫ్రాన్సిస్కో లోని పన్నెండవ నౌకాదళ జిల్లా ప్రధాన అధికారికి రిజర్వునుండి నీవు విడుదల పొందగోరుచున్నానని లేఖ వ్రాయము."

"ఎల్డర్ లీ, మీకు మిలటరీ అంటే తెలియదు. నేను తిరస్కరిస్తే ఆ మిలటరీ హోదాను ఇవ్వడానికి వారు

తప్పకుండా నిరాకరిస్తారు, కాని పన్నెండవ నౌకాదళ జిల్లా నన్ను వెళ్లనివ్వదు. కొరియాలో యుద్ధము మొదలౌచుండగా, హోదాలేని మిలటరీ అధికారి యుద్ధానికి పిలువబడతాడు. మరల నన్ను వెనక్కి పిలిస్తే, హోదాగల అధికారిగా వెళ్లడానికే ఇష్టపడతాను కాని ఈ మిలటరీ హోదాను అంగీకరించకపోతే ఆ అవకాశమే ఉండదు. నేను పొందాలని మీరనుకొనే సలహా ఇదేనా?” అని అడిగాను.

ఎల్డర్ లీ ఒక తండ్రివలె నా భుజాలపైన చేతులు వేసి, “సహోదరుడు మాన్సన్ ఎక్కువ విశ్వాసము కలిగి ఉండుము. నీకు మిలటరీ తగదు.” అని చెప్పారు.

నేను ఇంటికి వెళ్లాను. కన్నీటితో తడిచిన అపాయింట్‌మెంట్ లేఖ, దాని అనుబంధ లేఖను కవరులో పెట్టి దానిని అంగీకరించుటకు తిరస్కరించాను. పన్నెండవ నౌకాదళ జిల్లాకు ఒక లేఖ వ్రాసి, నౌకాదళ రిజర్వునుండి విడుదల కొరకు మనవి చేసాను.

కొరియా యుద్ధము మొదలు కావడానికి ముందు నౌకాదళ రిజర్వు బాధ్యతలనుండి విడుదల చేయబడిన ఆఖరి గుంపులో నేను ఉన్నాను. నా ప్రధాన కేంద్ర మిలటరీ ఉత్తేజితమైయింది. నేను బిషప్రిక్కులో సలహాదారునిగా పిలువబడిన ఆరు వారాల తరువాత నేను నా వార్డు బిషప్పుగా పిలువబడ్డాను.

ఒక ప్రవక్త ఉపదేశమును నేను అనుసరించకపోయి ఉంటే, ఆ నిర్ణయము గురించి ప్రార్థించకపోయి ఉంటే- దేవుని జ్ఞానము తరచు మనుష్యునికి వెర్రితనముగా కనబడుతుంది[1] అన్న ముఖ్యమైన సత్యాన్ని నేను ప్రశంసించకపోయి ఉంటే నేడు సంఘములో నేనున్న స్థానములో ఉండకపోయేవాడిని. మర్త్యత్వములో మనం నేర్చుకోగల గొప్ప పాఠము ఏమిటంటే, దేవుడు చెప్పగా ఆయన పిల్లలు గైకొన్నప్పుడు వారెప్పుడు తప్పుకారు.

చరిత్ర చిన్న చిన్న నిర్ణయాలపైన ఆధారపడి ఉంటుందని చెప్పబడినట్లుగానే మన జీవితాలు కూడా ఆధారపడి ఉంటాయి. కాని మన నిర్ణయాలలో మనం సహాయం లేకుండా ఉండము.

పరలోక వెలుగు మీరు చూడాలనుకుంటే, సర్వశక్తిమంతుడైన దేవుని ప్రేరేపణను భావించాలనుకుంటే, మీ పరలోక తండ్రి మిమ్మల్ని నడిపించుచున్నారన్న భావనను మీ హృదయాలలో కలిగియుండాలంటే, మీరు దేవుని ప్రవక్తలను అనుసరించండి. మీరు ప్రవక్తలను అనుసరించినప్పుడు, మీరు సురక్షిత స్థలములో ఉంటారు.

**వివరణలు**

1. 1 కొరింథీ 2:14 చూడండి.

---

**ఈ సందేశము నుండి బోధన**

అధ్యక్షులు మాన్సన్ గారివలే సంఘములో చాలా మంది ఒక అపొస్తలుడు లేదా ప్రవక్తనుండి ముఖాముఖిగా ఉపదేశమును పొందరు. అయినప్పటికి మనం అపొస్తలులు, ప్రవక్తల బోధనలను అనుసరించినప్పుడు దీవించబడతాము. గత సర్వసభ్య సమావేశ సందేశాలను చదువుటకు ఆలోచించండి (ఆయన ప్రారంభ మరియు ముగింపు మాటలు కూడా). నిర్దిష్టమైన దిశనిర్దేశాలు లేదా చర్యల గురించి చూడండి. మీరు దర్శించువారితో మీరు నేర్చుకున్నది చర్చించవచ్చు మరియు అధ్యక్షులు మాన్సన్ గారి ఆలోచనను అన్వయించుకొనుటకు గల మార్గాలను పరిగణించవచ్చు.

## యువత

# కఠినమైన ఎంపికల కొరకు ఉపదేశము

ప్రథమ అధ్యక్షత్వములో మొదటి సలహాదారులైన అధ్యక్షులు హెన్రి బి. ఐరింగ్ ఆయన ప్రవక్త ఉపదేశమును అనుసరించిన ఒక సందర్భము గురించి చెప్పారు. ఒక సర్వసభ్య సమావేశములో అధ్యక్షులు ఎజ్రా టాఫ్ట్ బెన్సన్ (1899–1994) సంఘ సభ్యులు అప్పునుండి—మరి ముఖ్యముగా ఇంటి అప్పునుండి ఋణవిముక్తులు కావాలని ఉపదేశించారు.

అధ్యక్షులు ఐరింగ్ ఇలా చెప్పారు: “ఆ సమావేశము తరువాత నా భార్యవైపు తిరిగి, ‘మనం అలా చెయ్యడానికి ఏ దారైనా ఉందా?’ అని అడిగాను. మొదట మేము అలా చెయ్యలేకపోయాము.” కాని సాయంకాలానికి వారు చాలా సంవత్సరాలుగా అమ్మడానికి ప్రయత్నించి విఫలమైన ఒక స్థలము గురించి ఆయన ఆలోచించారు. “మేము దేవుని . . . ఆయన సేవకుల సందేశాన్ని నమ్మాము, (కాబట్టి) మేము ఒక ఫోను చేసాము . . . నేను వినిన ఒక సమాధానము నేటికి కూడా దేవుని మరియు ఆయన సేవకులయందు నా నమ్మకాన్ని బలపరస్తుంది.” ఆరోజే ఐరింగ్ వారి స్థలానికి గాను వారి ఇంటి అప్పుకంటే కొంచెం ఎక్కువ మొత్తం ఇవ్వడానికి ఒకడు ముందుకు వచ్చాడు. ఐరింగ్ కుటుంబము త్వరలోనే ఋణవిముక్తులయ్యారు (“Trust in God, Then Go and Do,” *Liahona*, నవం. 2010, 72–73 చూడండి).

తీర్చడానికి మీకు అప్పు ఉండకపోవచ్చు, కాని ప్రవక్త ఉపదేశము పని, చదువు, మిషను మరియు డేటింగు వంటి వాటిగురించి క్లిష్టమైన నిర్ణయాలగురించి ఇప్పుడు, ఇక్కడ మీకు దిశనిర్దేశము చూపించగలదు. మీరు నిర్ణయాలు తీసుకోవలసి వచ్చినప్పుడు ప్రవక్తను ఏవిధంగా అనుసరించగలరో మీ కుటుంబము లేదా స్నేహితులతో చర్చించండి.

© 2015 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రా లలో ముద్రించబడినది. ఆంగ్ల ఆమోదము: 6/14. అనువాద ఆమోదము: 6/14. Translation of *First Presidency Message, January* యొక్క అనువాదము Telugu 12581 421.

విశ్వాసము, కుటుంబము, ఉపశమనము

# యేసు క్రీస్తు యొక్క లక్షణాలు: విధేయుడైన కుమారుడు

*ప్రార్థనాపూర్వకంగా ఈ సందేశాన్ని చదవండి మరియు ఏవిధంగా పంచుకోవాలో తెలుసుకొనుటకు వెదకండి. రక్షకుని జీవితము మరియు పాత్రలు అర్థం చేసుకొనుటవలన ఆయనయందు మీ విశ్వాసాన్ని పెంచి, దర్శించు బోధన ద్వారా మీరు కనిపెట్టే వారిని ఏవిధంగా దీవించగలదు? అధిక సమాచారము కొరకు reliefsociety.lds.org వెళ్ళండి.*

రక్షకుని కార్యము యొక్క దశలను తెలిపే దర్శించి బోధించు సందేశముల యొక్క క్రమములో ఇది భాగము.

యేసు క్రీస్తు విధేయత యొక్క మాదిరిని అనుసరించడం ద్వారా ఆయనయందు మన విశ్వాసాన్ని పెంచుతుంది. "ఆయనను తాను ప్రేమించెనని, విధేయతను చూపించెనని మరియు నమ్మకమైన కుమారునివలే ఆయనకు లోబడెనని —యేసు క్రీస్తు తన తండ్రితో తనకు గల సబంధమును గురించి ఇలా నిర్వచించుటకు మొట్టమొదట ఎంచుకొనుటలో ఆశ్చర్యమేమైనా ఉన్నదా? . . . విధేయత పరలోకము యొక్క మొదటి నియమము"[1] అని పన్నెండుమంది అపొస్తులుల సమూహమునకు చెందిన ఎల్డర్ జెఫ్రీ ఆర్. హాలాండ్ అన్నారు.

లేఖనములు ఇలా బోధించును "మనము దేవుని నుండి ఏ దీవెనయైనను పొందిన యెడల, అది ఆధారపడియున్న ధర్మశాస్త్రమునకు విధేయత చూపుట ద్వారా అది జరుగును" (సి మరియు ని 130:21). విధేయత ద్వారా దేవునికి దగ్గరై, రక్షకుని ప్రాయశ్చిత్త శక్తిని మన జీవితాలలోకి ఆహ్వానించినప్పుడు మన ఆత్మీయ అభివృద్ధి కలుగును.

"యేసు క్రీస్తు యొక్క సూత్రములు మరియు ఆజ్ఞలకు విధేయతతో నడుచుకొన్నప్పుడు, దేవుడు మనతో చేసుకొన్న నిబంధనలో వాగ్దానము చేసిన దీవెనలు ఎడతెగక ప్రవహించుటను మనం ఆనందిస్తాము. జీవితము గుండా మనం వెళ్ళునప్పుడు మనపై చర్య చూపించబడకుండా మనం చర్య చూపించుటకు మనకు కావలసిన వనరులను ఆ దీవెనలు సమకూరుస్తాయి . . . విధేయత మన జీవితాలపైన ఎక్కువ నియంత్రణను, వచ్చుటకు, వెళ్ళుటకు పనిచేసి సృష్టించుటకు ఎక్కువ సామర్థ్యాన్ని ఇస్తుంది"[2] అని పన్నెండుమంది అపొస్తులుల సమూహమునకు చెందిన ఎల్డర్. డి. టాడ్. క్రిష్టాఫర్సన్ అన్నారు.

### *అదనపు లేఖనాలు*

లూకా 22:41–46; సిద్ధాంతము మరియు నిబంధనలు 82:10; 93:28

### *లేఖనాల నుండి*

"ఆజ్ఞలకు స్థిరముగా విధేయతగా ఉండుట వలన వచ్చు ఆత్మీయ బలము వేరొకరి ఇవ్వవచ్చునా?" అని పన్నెండుమంది అపొస్తులుల సమూహమునకు చెందిన ఎల్డర్ డేవిడ్ ఏ. బెడ్నార్ అడిగారు. "స్పష్టమైన సమాధానము ఏమంటే . . . ఇవ్వలేము."[3]

పన్నెండుమంది కన్యకల ఉపమానము ఈ సూత్రానికి మంచి ఉదాహరణ. "పెండ్లి కుమారుని ఎదుర్కొనుటకు" కన్యకలందరు తమ దివిటీలను తీసుకొని వెళ్లినప్పటికి, కేవలము ఐదుగురు మాత్రమే బుద్ధిగలవారై తమ సిద్దెలలో నూనె తీసుకొని వెళ్ళిరి. మిగిలిన ఐదుగురు బుద్ధిలేనివారు ఎందుకంటే వారు "తమతో కూడ నూనె తీసుకొనిపోలేదు."

అర్ధరాత్రివేళ "ఇదిగో పెండ్లి కుమారుడు అతనిని ఎదుర్కొన రండి" అను కేక వినబడెను. ఆ కన్యకలందరు తమ దివిటీలను చక్కపరచిరి గాని, బుద్ధిలేని ఆ కన్యకలకు నూనె లేకపోయెను. "మా దివిటీలు ఆరిపోవుచున్నవి గనుక మీ నూనెలో కొంచెము మాకియ్యుడని" బుద్ధిగల వారినడిగిరి.

అందుకు బుద్ధిగల కన్యకలు, "మాకును, మీకును ఇది చాలదేమో, మీరు . . . పోయి కొనుక్కొనుడని"

చెప్పిరి. వారు కొనబోవుచుండగ, పెండ్లికుమారుడు వచ్చెను, అప్పుడు బుద్ధిగల కన్యకలు అతనితో కూడ పోయిరి, అంతట “తలుపు వేయబడెను.”

(మత్తయి 25:1–13).

**వివరణలు**

1. జెఫ్రీ ఆర్. హాలాండ్, “The Will of the Father in All Things” (Brigham Young University devotional, Jan. 17, 1989), 4.
2. డి. టాడ్ క్రిస్టాఫర్సన్, “The Power of Covenants,” లియహోనా, మే, 2009, 21.
3. డేవిడ్ ఏ. బెడ్నార్, “Converted unto the Lord,” లియహోనా, నవం. 2012, 109.

### *దీనిని పరిగణించండి*

లేఖనాలలో విధేయతకు కొన్ని ఉదాహరణలు ఏవి?

© 2015 by Intellectual Reserve, Inc. చేత అన్ని హక్కులు కలిగియున్నది. అ.సం.రా లో ముద్రించబడినది. ఆంగ్ల అనువాదము: 6/14. ఆంగ్ల అనువాదము. అనువాద ఆమోదము: 6/14. Translation of *Visiting Teaching Message, January 201*5 యొక్క అనువాదము, Telugu. 12581 421.